# నవభూమి



# తెలంగాణ

అనుబంధం

04 నవంబర్,2024 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## ఇల్లెందులో మంత్రుల హాట్ కామెంట్స్

### గుండాల ఏజెన్సీకి ఎర్రబస్సు, కరెంట్ బల్బు

# చూపించింది నేనే: తుమ్మల

### ఒక్క ఎంపీ సీటు గెలవనోడు పాదయాత్ర చేస్తాడంట: మంత్రి పొంగులేటి





**ఇల్లెందు టౌన్ నవంబర్ 3 (పసుమర్తి లక్ష్మణరావు / నవభూమి ప్రతినిధి):** ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం మార్కెట్ యార్డులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు హాజరయ్యారు. ఈ ఇరువురు మంత్రులు తమ ప్రసంగాలలో హాట్ హాట్ కామెంట్స్ చేసారు.

### మంత్రి తుమ్మల కామెంట్స్:

■ గత నలభై ఏళ్లుగా ఇల్లందు నియోజక వర్గంతో నాకు అనుబంధం ఉంది

■ ఆదివాసీలు గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల్లో ఎక్కువ సమయం కేటాయించా



■ ఎర్ర బస్సు, కరెంట్ బల్బు చూడని గుండాల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులతో ప్రగతి బాట పట్టించా

■ ఏ ప్రభుత్వంలో ఉన్నా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డా

■ రేవంత్ రెడ్డి పాలనలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తాం

■ దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.18వేలు కోట్ల రుణమాఫీ చేశాం

■ రెండు లక్షల పైన రుణమాఫీ ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తాం

■ భద్రాచలం శ్రీ రామచంద్రుడు సాక్షిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన రుణమాఫీ వాగ్దానం నెరవేర్చాం

■ అధిక వర్షాలు వల్ల పత్తి దిగుబడులు తగ్గాయి గిట్టుబాటు వచ్చేలా సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోళ్లు

■ ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు

■ పత్తి సాగుతో నష్టపోకుండా ఆయిల్ పామ్ సాగు ఇల్లందు నియోజక వర్గంలో చేపట్టాలి

### మంత్రి పొంగులేటి కామెంట్స్:

■ గత10 సంవత్సరాల పాలనలో ఎన్నో కష్ట నష్టాలు చవి చూసినాము

■ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా హామీలను నెరవేరుస్తాం

■ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదు

■ స్మార్ట్ కార్డు పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు చేస్తాం

■ అతి త్వరలో స్మార్ట్ కార్డులను ప్రజలకు అందిస్తాం రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసినాము

■ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తున్నది

■ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.18 వేలు కోట్లు రుణమాఫీ చేసి మిగిలిన రూ.13 వేలు కోట్లు ఇవ్వలేకపోతున్నారని ప్రచారం చేస్తున్న ప్రతిపక్షం

■ 19 లక్షల35 వేల ఇండ్లు కట్టిచ్చిన చరిత్ర రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలోని కాంగ్రెస్ పార్టీది

■ రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీది, ప్రతిపక్ష పార్టీ లకు చెంప పెట్టు లాగా మా ప్రభుత్వం



పనిచేస్తుంది

■ రాష్ట్రంలో కుల గణన చేసి చూపుతాం

■ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం

■ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

■ ఇల్లందు నియోజకవర్గంలో కూడా 125 నుండి 150 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తాం

■ 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు

■ 17 పార్లమెంట్ సీట్లలో ఒక్క పార్లమెంట్ లో గెలవని బిఆర్ఎస్ కేటీఆర్ ఇప్పుడు పాదయాత్ర చేస్తాడట

■ పదేళ్లలో ప్రజల కష్టాలు చూడని ఇప్పుడేమి చూస్తారు

■ ప్రజలు రెండు సార్లు గెలిపించిన ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

■ గత ప్రభుత్వం దోచుకున్న లక్ష కోట్లను ప్రతి గ్రామ పంచాయతీకి పంచి ఇవ్వాలని డిమాండ్ చేసిన పొంగులేటి

■ పేద వాడి కన్నీళ్లు తుడిచేది కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అని పొంగులేటి అన్నారు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన

# కలెక్టర్ క్రాంతి వల్లూరు

- సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం తూకం వేయాలి
- కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలి
- అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలి





**సంగారెడ్డి బ్యూరో నవభూమి,:** రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సీరియల్ రిజిస్టర్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టి యంత్రాలు అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. తాలు తప్ప, చెత్త రాకుండా రైతులు తమ పంటలను కోత కోసే సమయంలో మిషిన్ (రేవల్యూషన్స్ పర్ మినిట్) 18 కన్నా ఎక్కువగా ఉండేలా సర్దుబాటు చేయాలని పేర్కొన్నారు. మిషిన్ ఆర్పీఎం 18 కంటే తక్కువగా ఉంటే పంట సరైన రీతిలో కోతకోబడకుండా సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి మిషిన్ ఆర్పీఎం సరైన విధంగా ఉండటం రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యా%శీ% నాణ్యత కోల్పోతుందన్నారు.

తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని మిల్లులకు తరలించగానే వివరాలను ట్యాబ్ లలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నమోదు చేయాలన్నారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల తో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

### ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి

# టేబుల్ టెన్నిస్ పోటీలు



**కొత్తగూడెం నవంబర్ 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖని ఆవరణలో ప్రారంభమైన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తాము పరిస్థితుల నుంచి ఎక్కడి నుంచి వచ్చాము అని కాకుండా,గెలవాలనే కాంక్ష ఎక్కువగా ఉండాలని అప్పుడే విజయం సాధించగలరని అన్నారు.

## బల్సుగొండ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలి





**గండేడ్-నవభూమి** గండీడ్ మండలం బల్సు గొండ గ్రామంలో పారిశుధ్య పనులు 4 బీసీ కాలనీ లో గ్రామ పారిశుధ్య పనులు గత కొంత కాలంగా జరగడం లేదు గ్రామం అంటే అన్ని వార్డ్ ల లేక 1.2.3.వార్డ్ లు ఈ మూడు మాత్రమేనా గ్రామ సెక్రటరీ గ్రామంలో తిరిగి కాలనీ గురించి అభివృద్ధి గురించి తెలుసుకోవాలి ఈ గ్రామంలో ఇంతవరకు రోడ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏమి లేదు అయినా ఈ పిచ్చి మొక్కలు చూడండి. మీకే అర్థం అవుతుంది గ్రామం మొత్తం శుభ్రంగా ఉండాలా లేక 50%మాత్రమే బాగుందా పరిస్థితి పరిశీలించి గ్రామాన్ని శుభ్రపరచగలరు బల్లెం మైబు అర్జున్ మైబు సర్పంచ్ పదవి ఐదేళ్లు అయిపోయింది దాటిపోయింది కావున గ్రామ పంచాయతీకి విలేజ్ సెక్రటరీ శిరీష మేడం కలెక్టర్ నియమించిన పెసర ఆఫీస్ ఎండిఓగాని దీని పైన కఠిన చర్చ తీసుకోవాలని కోరుకుంటున్నారు

## పేదలకు వరం సీఎం సహాయనిధి:కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు



**కల్వకుర్తి,నవంబర్ 03,(నవభూమి ప్రతినిధి):-** ఆరోగ్యశ్రీ లో లేని వైద్య సేవల ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు, ఆదివారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో అనారోగ్యంతో భాద పడుతున్న గ్రామానికి చెందిన వాడిత్యవత్.పట్టి కు మంజూరైన15000 రూ మరియు వాడిత్యవత్ దేవియా కి మంజూరైన 15000 రూ"బాధితులకు చెక్కును అందచేశారు.ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ పేదలకు వరం సీఎం సహాయ నిధి అని,పేద ప్రజల ఆరోగ్యం గురించి అలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.తన దృష్టికి వచ్చిన ప్రతి ఎల్,ఓ,సిని, సీఎం సహాయ నిధి చెక్కులు గాని మన కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో భాధితులకు స్వల్ప వ్యవధిలోనే చెక్కులు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోనరేష్,కౌశిక్,సంతోష్,రమేష్ విజయ్,పీర్యా, పాండు పాల్గొన్నారు

## బిసిలకు 52శాతం రిజర్వేషన్ కల్పించాలి

**జన్నారం, నవభూమి :-** బీసీలకు 52శాతం రిజర్వేషన్ కల్పించాలని మండల కేంద్రంలో ఆదివారం బిసి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు ప్రతిసారి అన్యాయం జరుగుతుందని బీసీలకు 52శాతం రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం ప్రాతన్యతను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ పోరాట సంఘం సీనియర్ నాయకులు కోడూరు చంద్రయ్య,రాగుల శంకర్, ఆడెపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించిన నాయకులు

- ఉమ్మడి పాలమూరు జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకులు
- మృతుడు సంజీవ్ ఫొటోకు పూల దండ వేసి నివాళులర్పించిన నాయకులు
- మృతుడి కుటుంబ సభ్యులకు రూ.70000 ఆర్థిక సహాయం



**ఉట్కూరు నవభూమి-** మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో గత జూన్ నెలలో భూవివాదంలో దాయాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయిన గువ్వలి సంజీవ్ కుటుంబానికి దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి పాలమూరు జిల్లా ఆధ్వర్యంలో 70000 (డెబ్బై వేల) రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో %జీూజ% అధ్యక్షులు కామరం వెంకటేష్ సలహాదారులు కప్లపూర్ ఆశన్న మాజీ ఎంపీటీసీ, జంగాళ్ల వెంకటన్న మాజీ జడ్పీటీసీ గండీడ్ మండలం, గుముడాల చెన్నప్ప, పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,సూతరి కృష్ణయ్య, బల్సు ర్ గొండ బండారి వెంకటయ్య జేఏసీ నాయకులు చిన్నికృష్ణ, పల్లెర్ల దుబాయ్ కృష్ణ,గౌరగాళ్ల కృష్ణ మౌర్య, ఉజ్జెల్లి వెంకటేష్,రంగారెడ్డి పల్లి వివేకానంద, అప్పిరెడ్డి పల్లి టీచర్ సాయిలు,పోమాల్ ధారా రాము, ,అప్పిరెడ్డి పల్లి మాణిక్యం, అప్పిరెడ్డి పల్లి హనుమంతు,దామరగిద్ద మాణిక్యం, గండీడ్ అశోక్ చిన్న పొర్ల వేణు, రమేష్,మారుతి,రాజేష్, సంజీవ, రాజు, బాధిత కుటుంబ సభ్యులు గువ్వలి అనిత సంజీవ,గువ్వలి శరణమ్మ, గువ్వలి సవారప్ప,మరియు గ్రామంలోని దళిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన గంగిరెడ్డి, ముంత మల్లయ్య, ఎత్తం కృష్ణయ్య





**వీపనగండ్ల నవంబర్ 3 నవభూమి-** దీపావళి గంగమ్మ జాతర సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా సాతాపూర్ కబడ్డీ జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, రెండవ బహుమతి ని వీపనగండ్ల మండలంలోని పుల్గర్ చర్ల కబడ్డీ జట్టు కైవసం చేసుకుంది, మూడు రోజులపాటు హెూరాహెూరీగా జరిగిన కబడ్డీ పోటీలలో మొత్తం మొత్తం 35 జట్లు పాల్గొనగా ఆదివారం జరిగిన ఫైనల్ పోటీలలో సాతాపూర్%-%పుల్గర్ చెర్ల జట్లు తలపడగా సుమారు 20 పాయింట్లతో సాతాపూర్ జట్టు విజయం సాధించి మొదటి బహుమతిగా 15000 రూపాయల నగదు షీల్డ్ ను అందుకున్నారు. రెండో బహుమతి పుల్గర్ చర్ల జట్టుకు పదివేల రూపాయల నగదు, షీల్డ్. మూడో బహుమతి నాగర్ కర్నూల్ జట్టుకు ఐదువేల రూపాయల నగదు షీల్డ్ ను గెలుపొందిన జట్లకు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముంత కృష్ణయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివ యాదవులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పళ్ళ నరేందర్ రెడ్డి,మహేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ముగిసిన కేయూ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్

**ఖమ్మం, నవభూమి, నవంబర్ 3 :** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న కాకతీయ యూనివర్సిటీ అథెటిక్స్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఉమ్మడి ఖమ్మం అదిలాబాద్, వరంగల్ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పురుషులు, మహిళలకు వేరువేరుగా జరిగిన వివిధ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. హై జంప్, లాంగ్ జంప్, పరుగు తదితర పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పురుషుల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ లు గా ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల క్రీడాకారులు నిలవగా మహిళా విభాగంలో కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాల విద్యార్థులు నిలిచారు. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య, డివైఎస్ ఓ సునీల్ రెడ్డి, కెయు సి పి ప్రిన్సిపాల్ ఏటీబిటీ ప్రసాద్, ఖమ్మం ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్



రవికుమార్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రోత్సాహక పత్రాలు పంపిణీ చేశారు. కేయూపీడియా సంఘం కార్యదర్శి డాక్టర్ వెంకన్న తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు పి శ్రీనివాస్, రఘునందన్, ఉపేందర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భూమి పూజ

### హాజరైన మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, యువ నేత అభిమన్యు రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల నియోజకవర్గం నవాపెట్ మండల్ యన్మంగండ్ల గ్రామ పంచాయతీలోని తుక్యా తండాలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆధ్యాత్మిక భక్తి భావాలు అలవర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవాపేట్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడేమోని నర్సింహులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్లు, పార్టీ మండల నాయకులు యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో లంబాడీల మాతృభాష 'గోర్ బోలి' భాషని రాయించండి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్ పిలుపు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో లంబాడి గిరిజన సోదరులు తమ మాతృభాష అయినటువంటి గోర్ బోలి భాషని నమోదు చేయించుకోవాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యా నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సర్వేలో సీరియల్ నెంబర్ 10లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉందని, సిరియల్ నెంబర్ 10 అందులో 4వ నెంబర్ లంబాడి/బంజారా భాష (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కచ్చితంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. రాబోయే రోజుల్లో గోర్ బాలిలి లంబాడి/బంజారా మాతృభాష అయిన గోర్ బోలి భాషని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మన మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి/బంజారా భాష గోర్ బోలిని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. లంబాడి /బంజారా భాష గోర్ బోలినే ప్రాధాన్యతగా ఉంటది కనుక మీ భాష బోర్బోలిని ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణకాల అధికారికి మాతృభాష లంబాడి/బంజారా భాష గోర్ బోలి అని స్పష్టంగా తెలిపే రాయించుకోవాలని భుజ్యా నాయక్ విజ్ఞప్తి చేశారు.

## శివానగర్ సమస్యలను పరిష్కరిస్తా: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్ నవంబర్3: (నవభూమి ప్రతినిధి)** జగద్గిగిరిగుట్ట డివిజన్ శివనగర్ 'ఏ' వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శివనగర్ ఏ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామరం లోని చిత్తరమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వివరించారు. ఈ విషయం పై స్పందించిన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యల ఏవైనా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కమిటీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు

# పార్టీ విధేయుడికి దక్కిన గౌరవం

- మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్ నాయక్
- యువ నాయకుడిని అక్కున చేర్చుకున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్
- రైతు బిడ్డగా.....యువ నాయకుడిగా... విద్యావేత్తగా మార్కు



**కురవి నవంబర్ 3 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి చెమటోడ్చిన యువ నాయకుడికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ వీర విధేయుడుగా పేరుందిన ఇస్లావత్ సుధాకర్ నాయక్ మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ పదవి వరించింది. ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో చైర్మన్ పదవి ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతోమంది రామచంద్రనాయక్ వద్ద పనిచేసిన సుధాకర్ మాత్రం తన మార్కును ఎమ్మెల్యే వద్ద ప్రత్యేకంగా తీర్చిదిద్దుకున్నారు ఈ క్రమంలోనే తనకు మార్కెట్ పదవి చైర్మన్ వచ్చిందని చెప్పక తప్పదు, ఓవైపు రైతుబిడ్డగా ఎన్నో కష్టాలు ఉడిచి పార్టీలో రామచంద్రనాయక్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డా సుధాకర్ నాయక్ పీహెచ్డీ విద్యను అభ్యసించి విద్యావేత్తగా ప్రశంసలు అందుకున్నారు. కాగ మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సుధాకర్ ను ఆయన గ్రామస్తులు, మండల వ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లివిరిస్తున్నాయి. ముఖ్యంగా తన భవిష్యత్తును వదిలేసి సెంట్రల్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్ గా పని చేస్తూ కూడా అది వదిలేసి యూనివర్సిటీలో అనేక ఉద్యమాల్లో పాల్గొని క్రియాశీలక పాత్ర పొందడంతో పాటు వీర విధేయుడుగా పేరొందిన ఆయనకు చైర్మన్ పదవి వరించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆయన ఎన్నికను సహకరించిన కొరవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆశీస్సులు ఎంతో ఉందని ఆయన ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగింది. తనకు ఈ పదవి రావడం పట్ల సహకరించిన కార్యకర్తలకు నాయకులకు రుణపడి ఉంటానని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ వారికి పార్టీలో ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందనేది సుధాకర్ ఒక ఉదాహరణ.

## విజేతలకు బహుమతి అందజేసిన ధారాసింగ్, ముంత మల్లయ్య యాదవ్





**వీపనగండ్ల, నవంబర్ 4 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ పాముకాటు సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలైన క్రికెట్ జట్లకు నగదు తో పాటు బహుమతలను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, రాష్ట్ర బిజెపి యువ నాయకులు ధారా సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 8 రోజుల నుండి నిర్వహిస్తున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అభినందించారు. క్రీడాకారులను నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక మంచి అవకాశం అని అందుకే యువకులు క్రీడలలో తప్పకుండా పాల్గొని తమ ప్రతిభను కనబరుచుకోవాలని సలహా ఇచ్చారు. మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం అందుబాటులో లేకపోయినా ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన ముళ్ళకంప చెట్లను తొలగించి క్రీడా ప్రాంగణాన్ని అద్భుతంగా తయారుచేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో తమ వంతు సహాయంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విజేతగా నిలిచిన కానాయిపల్లి క్రికెట్ జట్టుకు 25000/– రూపాయల నగదు ట్రోఫీని, ద్వితీయ విజేత పానగల్ జట్టుకు 15000/– రూపాయల నగదు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, జిల్లా టీఎస్ యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి కృష్ణయ్య, జొల్లు గంగన్న, మధు, తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ, సంగం వెంకటయ్య, సిపిఎం మండల నాయకులు ఆశన్న, జానపద కళాకారుడు పాము నాగులు తదితరులు పాల్గొన్నారు. విజేతగా నిలిచిన ఖానాయిపల్లి జట్టు కెప్టెన్ రాఘవేందర్ మాట్లాడుతూ.. గెలిచిన 25 వేల రూపాయలను మా జట్టు సభ్యుడు తండ్రి ఆరోగ్యాన్ని చికిత్స కోసం ఖర్చు చేస్తామని తెలపడం విశేషం. ఈ కార్యక్రమానికి మీసాల నాగరాజు అధ్యక్షత వహించగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు వందన సమర్పణ చేశారు.

## ఉద్యమకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా లింగయ్య, జాఫర్ ఏకగ్రీవ ఎన్నిక

**చంద్రుగొండ నవంబర్ 3 నవభూమి:** తెలంగాణ స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ఉమ్మడి చంద్రుగొండ మండలం నూతన కమిటీని ఆ సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఉమ్మడి మండలాలైన చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సమస్యలు ప్రభుత్వ దిష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని సంఘం బాధ్యులు.ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి గా ఎస్కే జాఫర్, ఉపాధ్యక్షులుగా వేముల హరీష్, కోశాధికారిగా ఎస్కే అన్వర్, సహాయక కార్యదర్శిగా ఎండి జాకీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరికూటి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులుగా మోడెం నగేష్, టి బీముడు, శ్రీరాం రమేష్, బి శ్రావణ్, గుగులోతు రమేష్, ఎండి బాబు, పోట్రు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఎస్కే ఉమర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ....

# చైర్మన్‌గా ఎంపికైన సుధాకర్‌ను సన్మానించిన కురవి మండల పార్టీ నాయకులు







**కురవి నవంబర్ 3 నవభూమి:** మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన ఇస్లావత్ సుధాకర్ను కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు, పార్టీ కోసం విధేయుడుగా పనిచేసే వారికి తప్పకుండా పదవులు వరిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు బాణాసచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కురవి గ్రామ నాయకులు గణేష్, బాజా వీరభద్రం, తులశ్య తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు లింగన్న, రేగుల తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భానుతు లాల, కానిస్టేబుల్ బానోతు ప్రతాప్, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం

**ఖమ్మం నగరం, నవభూమి, నవంబర్3:** ఖమ్మం నగరంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన యరకల రామయ్య ద్వితీయ కుమారుని వివాహానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.



# డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంపుపై హాస్టల్ విద్యార్థుల హర్షం

- సీఎం, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్న హాస్టల్ విద్యార్థులు





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ కి డైట్ చార్జెస్, కాస్మోటిక్ చార్జెస్ పెంచటంపై సంగారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం హాస్టల్ మరియు సమీకృత బాలుర వసతి గృహంలో హాస్టల్ విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శనతో మరియు మిఠాయిలు ఒకరికొకరు పంచుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు నాగేశ్వరరావు, మల్లికార్జున్ ప్రజా ప్రభుత్వం పెంచిన చార్జెస్ వివరాలను విద్యార్థు లకువివరించారు, విద్యార్థులకు 2100 రూపాయలు, అదేవిధంగా బాలురకు కాస్మోటిక్ చార్జెస్ 150, 200 రూపాయలు, బాలికలకు 175, 275 రూపాయలు పెంచినట్లు చెప్పారు. గతం కంటే 40 శాతం పెంపుదల పట్ల విద్యార్థులు వారి సంతో "షాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , గౌరవ క్యాబినెట్. దామోదర్ రాజా నర్సింహా మంత్రివర్యుల ఫోటోలు, అధికారుల ఫోటోలు, పెంచిన చార్జీల ప్లకార్డులు పదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్ గారు మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్మికులకు అండ ఒక్కటే ఏఐటీయూసీ జెండా

- కాంట్రాక్ట్ కార్మికులను ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలి
- కార్మిక లోకానికి ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని షాద్నగర్ లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షుడు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎం శ్రీను ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి జండా ఆవిష్కరణ చేసి అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు చంద్రబాబు గడ్డం జంగయ్య ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ శివ ఆకాష్ సాయి హాస్పిటల్ వర్కర్ కాంట్రాక్టర్ ఖదీర్ కార్మికులు మల్లేష్ నయుం వేమారెడ్డి అనిత శారద పద్మమ్మ లక్ష్మమ్మ ఎన్ పద్మమ్మ నేను ఇప్పుడే బిఫోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల గొంతుకై ముందుకెళ్తా

- బీసీ రాజ్యాధికారమే నా నినాదం
- మెదక్,నిజామాబాద్బికరీంనగర్బిఅదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పడాల రవీందర్ మాధవ్

**మెదక్ ప్రతినిధి నవభూమి–** ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న నేటికి రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలు మారడం లేదని కార్యనిర్వాహక అధ్యక్షులు,సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాధవ్ అన్నారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల లో మెదక్, నిజామాబాద్బికరీంనగర్బిఅదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పడాల రవీందర్ మాధవ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీసీ,ఎస్సి, ఎస్టీ,బహుజన ఆత్మ గౌరవ కోసం ఓటేయ్యాలని రాజ్యాధికారం సాధిద్దా%శీ% అనే నినాదంతో ముందుకు వెళతానాని పేర్కొన్నారు. పట్టభద్రులందరూ ఈ నెల 6 వ తేది వరకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు.బీసీ బడుగు బలహీనవర్గాల బిడ్డగా 20వేల కుటుంబాలు ఏకగ్రీవ అభ్యర్థిగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల గొంతుకై బరిలో ఉంటానని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల శక్తిసామర్థ్యం నిరూపించడం కోసం 30 సంవత్సరాల సర్వీసునప్పటికీ జీతం, జీవితం త్యాగం చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ముందుకు వచ్చానని తెలిపారు. 20వేల కుటుంబాలకు న్యాయం చేయాలని ఎజెండాతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు వెల్లడించారు. 13 ఏళ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కోసం పోరాటం చేశానని సమగ్ర శిక్ష ఉద్యోగులకు అప్పటి ముఖ్యంత్రి కెసిఆర్ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేస్తామని వరంగల్ ఏకశిలా పార్క్ వద్ద సెప్టెంబర్ 13న 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన గ్యారెంటీ వ్యారంటీ గామిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. గ్రాడ్యుయేట్ సంక్షేమం కోసం ఆర్థిక సాధికారత బోర్డు ఏర్పాటుకు కృషి చేసి సమగ్ర శిక్షా ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కనీస బేసిక్ ప్లే, అమలుకు కృషి చేస్త అన్నారు.కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కోసం పోరాటం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, గట్టయ్య, రాజశేఖర్, మహమ్మద్ పాషా, నరేష్, ఉమా కుమారి, గీత, స్వప్న, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు



# అన్న ప్రసాద వితరణ ప్రకటించిన గుట్ట రాజు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం,శ్రీ రామమందిరం విగ్రహ ప్రతిష్ట ఈ నెల 26,27,28 తేదీల్లో జరిగే పూజ కార్యక్రమం కు మూడు రోజుల అన్న ప్రసాద వితరణ ప్రకటించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అనుచరుడు టిఆర్ఎస్ యువ నాయకుడు గుట్ట రాజు మూడు రోజుల అన్నదాన ప్రసాద వితరణ ప్రకటించారు వారికి,వారి కుటుంబం కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ పంది వెంకట్ రాంరెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ఉద్యమ కారుల ఐక్యత కోసం ఈ నెల 5 వ తేదీ మంగళ వారం నాడు ఉదయం 11 గంటలకు షాద్ నగర్ "రెడ్డి సేవా భవన్ కమ్యూనిటీ హాలు" నందు ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, ఈ సమ్మేళనాన్ని ఉద్యమ కారులు విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం చైర్మన్ పంది వెంకట్ రాంరెడ్డి కోరారు.. షాద్ నగర్ డివిజన్ లో ఉన్న ఆరు మండలాల ఉద్యమ కారులు పార్టీలకతీతంగా హాజరు కావాలని, ఎలాంటి భేషజాలకు పోకుండా అందరం ఆత్మీయంగా కలుసుకొని మన భగోగులు, మంచి ,చెడులు మాట్లాడుకొని భవిషత్ కార్యాచరణ రూపొందించుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల కొరకు కాకని పనిచేయటం కోసం అందరం ఐక్యంగా ఉండాలని కోరారు. ముందుగా సన్నాహక సమావేశం అక్టోబర్ 29 న జరిగింది..ఆ సమావేశంలో నవంబర్ 5 న ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు.. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం డివిజన్ అడహక్ కమిటీ నీ కోడా ఎన్నుకున్న విషయం తెలిసిందే.

# డా. నీరజా ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలో ఏబివి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డా" నీరజా ఫెర్టిలిటీ సెంటర్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తో పాటు టౌన్ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య,బాబర్ ఖాన్,రఘు నాయక్, బసవేశ్వర్, ఇబ్రహీం,జమృద్ ఖాన్,పురుషోత్తం రెడ్డి,కృష్ణ రెడ్డి, జకారం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట నందనవనం సౌకర్యాల లోపం

**మహమ్మద్ అక్బర్-మహబూబాబాద్ టౌన్ నవంబర్ 3 :** మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లిలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చేసిన మానుకోట నందనవనం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలలో ఒకటి. ప్రకృతి అందాలను ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఇక్కడికి తరచూ పర్యాటకులు వస్తుంటారు. పర్యాటకులు పార్క్‌లో ప్రవేశించడానికి ప్రతి వ్యక్తి నుంచి 20 రూపాయల చొప్పున టికెట్ రూపంలో వసూలు చేయడం, వారి వాహనాలకు సైతం అదనంగా 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ టికెట్ వసూళ్ల ద్వారా నైనా సౌకర్యాలను మెరుగుపరచాలన్న ఆశతో వచ్చే పర్యాటకులు, పార్క్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో వారిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**అరకొర సౌకర్యాలు:**

ప్రధానంగా పర్యాటకులు త్రాగునీరు కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఆ ప్రదేశంలో త్రాగునీటి సదుపాయం లేకపోవడం వారిని నిరాశపరుస్తోంది.వేసవి కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.

**శౌచాలయాల లేమి:**

ఇక్కడ టాయిలెట్ సదుపాయం చాలా అరకొరగా ఉంది. చాలామంది పర్యాటకులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చేటప్పుడు తగిన శుభ్రత ఉన్న టాయిలెట్ల కొరత వలన ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ సమస్యతో మరింత ఇబ్బంది పడుతున్నారు. టాయిలెట్ల సంఖ్య తక్కువగా ఉండటం, ఉన్న టాయిలెట్లు శుభ్రంగా లేకపోవడం, వాటిల్లో నీటి సౌకర్యం లేకపోవడంతో వచ్చిన సందర్శకులు మౌలిక సౌకర్యాల కోసం ఇబ్బంది పడుతున్నారు.శౌచాలయాల నిర్వహణలో సక్రమ శుభ్రత పాటించకపోవడం వల్ల పర్యాటకులు అసంతృప్తిగా ఉన్నారు.మహిళలు, పిల్లలు పర్యటిస్తుండటంతో వీటిని తక్షణమే పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పార్క్ నిర్వహణలో లోపాలు :**

పార్క్‌లో ఉన్న పారిశుద్ధ్యం సమస్య ఒక కీలక సమస్యగా ఉంది. శుభ్రతను తగినంతగా పాటించకపోవడంతో పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మొక్కల సంరక్షణ లోపించడం, పూల తోటల సరిగా సంరక్షణ లేకపోవడం వల్ల పచ్చదనం తగ్గిపోతోంది.

**శానిటేషన్ సదుపాయాల లోపం:**

శానిటేషన్ సదుపాయాలు సరైన స్థాయిలో లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్క్ ను సందర్శించే పిల్లలకు కూడా ఈ సమస్యలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.

**భద్రతా ఏర్పాట్లు సీసీ కెమెరాల లేమి:**

భద్రతా ఏర్పాట్లు సరిగా లేకపోవడం పర్యాటకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అనవసర సంఘటనలు జరగవచ్చనే భయం పర్యాటకుల్లో నెలకొంటోంది. ఇలాంటి పర్యాటక ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది వంటి ఏర్పాట్లు అవసరమని పర్యాటకులు కోరుతున్నారు.




**ప్రజల అసంతృప్తి మరియు డిమాండ్లు:**

ప్రతి వ్యక్తి, వాహనంపై వసూలు చేస్తున్న 20 రూపాయల ఫీజుతో కూడిన టికెట్ వ్యవస్థ ఉన్నప్పటికీ, పార్క్ నిర్వహణలో కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం పట్ల పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అటవీ శాఖను సంప్రదించి, పార్క్‌లో తాగునీరు, టాయిలెట్లు, భద్రతా ఏర్పాట్లు,వంటి సౌకర్యాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**తక్షణ చర్యల అవసరం:**

ప్రస్తుతం ఈ పార్క్ లో సౌకర్యాల సమస్యలు అధికంగా ఉన్నాయి. పార్క్ సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల లోపంతోనే కాకుండా, నిర్వహణలో ఉన్నటువంటి సమస్యలు కూడా ఈ స్థలాన్ని సందర్శకులను ఆకర్షించలేకపోతున్నాయి. స్థానిక పర్యావరణ ప్రియులు, సేవాసంస్థలు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వేగంగా స్పందించి ఈ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**వివరణ:**

ఇదే విషయమై సంభందిత పార్క్ ఇన్చార్జి ని వివరణ కోరగా, సమస్యలు ఉన్న మాట వాస్తవమేనని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులకోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే సమస్యలు పరిష్కరించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

మానుకోట నందనవనం ఫారెస్ట్ పార్క్‌లో పర్యాటకులకు సరైన సౌకర్యాలు అందించేందుకు రాష్ట్ర అటవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు పార్క్ నిర్వహణను పటిష్టం చేయడం ద్వారా పర్యాటకుల రాకను ప్రోత్సహించవచ్చు.ఈ పర్యాటక ప్రదేశాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.తగిన చర్యలు అమలు చేయడం ద్వారా మహబూబాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి తోడ్పడవచ్చు.









# అడవి రామవరం ఆదివాసీలకు దోమ తెరల పంపిణీ

**గుండాల నవంబర్ 3 నవభూమి:** లాభాపేక్ష లేకుండా సమాజంలోని పేదలకు సేవ చేద్దాంమని గుండాల సీఐ రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా సహకారం తో గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవిరామరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామస్తులతో పాటు వలస ఆదివాసీలకు చెందిన సుమారు 50 కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఆపదలో ఉన్న పేదలకు ఆసరాగ నిలబడే వ్యక్తులు అవసరమని అన్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా దోమ తెరలను విధిగా వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యం ఉండడమే నేటి రోజుల్లో చాలా ముఖ్యమని అన్నారు. గ్రామ ప్రజలు ఎవరు అసం ఘిక శక్తులకు సహకరించ వద్దని తెలిపారు. ఏ సమస్య అయిన పోలీస్ శాఖ కు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

నవభూమి



# కుల గణన సర్వేలో గోర్ బోలి భాషని నమోదు చేయించుకోవాలి

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావడ్యా రాములు నాయక్ పిలుపు

## గోర్ బోలి భాషని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో లంబాడి గిరిజన సోదరులు తమ మాతృభాష అయినటువంటి గోర్ బోలి భాషని నమోదు చేయించుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గిరిజన సంఘం నేత లావుడ్య రాములు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సర్వేలో సీరియల్ నెంబర్ 10లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉందని, సిరియల్ నెంబర్ 10 అందులో 4వ నెంబర్ లంబాడి/బంజారా భాష (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కచ్చితంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. రాబోయే రోజుల్లో గోర్ బాలిలి లంబాడి/బంజారా మాతృభాష అయిన గోర్ బోలి భాషని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మన మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి/బంజారా భాష గోర్ బోలిని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. లంబాడి /బంజారా భాష గోర్ బోలినే ప్రాధాన్యతగా ఉంటది కనుక మీ భాష బోర్బోలిని ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణకాల అధికారికి మాతృభాష లంబాడి/బంజారా భాష గోర్ బోలి అని స్పష్టంగా తెలిపే రాయించుకోవాలని రాములు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్స్‌ను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్





**వికారాబాద్ నవంబర్ 3 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్స్‌లి ఆదివారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌లి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందిస్తూ.. పేద ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ జోత్స్న లకు చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, మోముల రాజ్ కుమార్, లక్ష్మీ నివాస్ రాటి, మోనిగారి శేఖర్, గోపాల్ రెడ్డి, సంగప్ప, బందెప్ప గౌడ్, కేటీ సంగప్ప, హాస్పటల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి



**వికారాబాద్ నవంబర్ 3 నవభూమి జిల్లా ప్రతినిధి–** భాజపా శాసన సభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఏడాది కల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ధింపేస్తారని అన్న మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి భాజపా నాయకులకు ఇతర పార్టీల ప్రభుత్వాలను, ముఖ్యమంత్రులను దించడం తప్ప వేరే ధ్యాస లేదని అన్నారు. తెలంగాణా ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి బలమైన అనుబంధం ఉందని మరో పది సంవత్సరాల పాటు తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుదని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డితెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురాకుండా భాజపా నాయకులు చౌక బారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం పడిపోతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# తెలంగాణ జిల్లా జేఏసీ చైర్మన్ ముని మనుమరాలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వికారాబాద్ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు



**వికారాబాద్ నవంబర్ 3 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ ఎన్నెపల్లి ఛాయాఇన్ బ్యాంకెట్ హల్ లో, వికారాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్, వికాస్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ సార్ మనుమరాలు పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు పాలిటెక్నిక్ చైర్మన్ వడ్ల నందు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు సిద్ధారెడ్డి పాల్గొన్నారు

# సదర్ షేక్ నాయబ్ రసూల్‌కు మంత్రి పొంగులేటి సన్మానం

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 3 :** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జామే మజీద్ అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ షేక్ నాయబ్ రసూల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి గారు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు కలిసి ఘనంగా నాయబ్ రసూల్ సన్మానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ముస్లిం సమాజం గర్వపడే విధంగా పనులు చేయాలన్నారు. ముస్లింల సమస్యలు ఏమన్నా ఉంటే వాటిని పరిష్కరించడానికి తనతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి గ్రాండ్, షేక్ రఫీ మోనార్క్ మాజీ మజీద్ సదర్, యూసుఫ్ మాజిద్, షఫీ , భాష వలి, ఆనాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

## ధర్మ నాయక్ ప్రధమ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో సమ్మేళన ఏర్పాటు

## ధర్మానాయక్ గిరిజన అభ్యున్నతి కోసం పోరాడారు..

## ఆయన పోరాట ఫలితమే గిరిజన తండాల ఏర్పాటు, తెలంగాణ గిరిజన సంఘం నాయకుడు మాలోతు కిషన్ నాయక్





**కురవి నవంబర్3 నవభూమి:** తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. కురవి మండలం లొ అన్ని తడల లొ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించారు.. అనంతరం జరిగిన కార్యక్రమాలలోకిషన్ మాట్లాడుతూ ఖమ్మం లో జరుగు సమ్మేళనం జయప్రదం చేయాలని కోరినారు, ధర్మనాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఅన్ని గ్రామాలు తండాలు తిరుగుతూ, గిరిజన హక్కుల కోసం పాదయాత్ర నిర్వహించారని, ఈ ఫలితంగానే తండాలకు గ్రామపంచాయతీ ఏర్పాటు చేశారని వారన్నారు, భవిష్యత్తులో ధర్మానాయక్ గారి స్ఫూర్తితో గిరిజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని వారన్నారు సమావేశంలో మండల నాయకులు మండల అధ్యక్షులు భానుత్ దేవా నాయక్ , ధరావత్ తిరుపతి నాయక్, శ్రీరామ్ నాయక్, రమేష్ నాయక్, సీతారాం నాయక్, రాజు నాయక్, అచ్చమ్మ, కవిత,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# నేడు తిరుమలాయపాలెం మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం



**తిరుమలాయపాలెం, నవభూమి, నవంబర్ 3:** తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల పై ఆయా గ్రామాల వారీగా సమీక్షించేందుకు సోమవారం ఉదయం 10గంటల నుంచి గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం దరిగిందని. ఈ సమావేశానికి పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమీక్ష జరుపుతారని. ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.